తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 34 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: తెలంగాణ మంగళవారం 3-9-2024 వెల: 5/రూ -




## 'బుల్డోజర్ న్యాయం'పై సుప్రీం ఫైర్

### నిందితుడైనంత మాత్రాన ఇల్లు కూల్చేస్తారా?

### అక్రమ కట్టడమైనా చట్టాన్ని పాటించాల్సిందే

### దోషిగా తేలినా కూల్చేయడం కుదరదు: ధర్మాసనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2: క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉన్న వారి ఇండ్లను కూల్చేస్తూ పలు రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న 'బుల్డోజర్ న్యాయం'పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితుడిగా ఉన్నంత మాత్రాన ఇల్లు ఎలా కూల్చేస్తారని ప్రశ్నించింది. 2022లో ఢిల్లీలోని జహంగిర్‌పురిలో పలు ఇండ్ల కూల్చివేతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌తో పాటు అల్లర్ల కేసుల్లో నిందితుల ఆస్తులను కూల్చేయకుండా

## భారత్‌కు 'పారా' హుషారు

### ఒక్క రోజే 8 పతకాలు

### సుమిత్, నితేశ్ పసిడి వెలుగులు

### బ్యాడ్మింటన్‌లో నాలుగు మెడల్స్

### ఫైనల్‌కు తెలంగాణ 'దీప్తి'

పారిస్: అదే ఉత్సాహం.. అదే కసి..! పారాలింపిక్స్‌లో 25 పతకాలే లక్ష్యంగా సాగుతున్న భారత పారా క్రీడాకారులు ఆ దిశగా విజయవంతంగా



# రూ.5,438 కోట్ల నష్టం

## వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా 4-5 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి

- 16 మంది ప్రాణాలు కోల్పోయారు
- వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది.. ఆందోళన వద్దు
- వ్యాపార, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలి
- వచ్చే ఐదారు రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ఖమ్మం, సూర్యాపేటలో వర్షాలు, వరదలపై సీఎం సమీక్ష
- ఖమ్మంలో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటన.. బాధితులకు పరామర్శ



ఖమ్మం నల్లగొండ: గత మూడు రోజులుగా వర్షాలు, వరదలతో రాష్ట్రంలో రూ.5,438 కోట్ల నష్టం వాటిల్లిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వం కోల్పోయిన రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు తక్షణ తాత్కాలిక ఉపశమనంగా ఈ నిధులను మంజూరు చేయాల్సిందిగా ప్రధానమంత్రిని, కేంద్ర హోంశాఖ మంత్రిని కోరామని వెల్లడించారు. వారు సంపూర్ణ సహకారం అందించేందుకు సుముఖత వ్యక్తం చేశారని చెప్పారు. రాష్ట్రంలో పరిస్థితిని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దృష్టికి కూడా తీసుకెళ్ళామని తెలిపారు. కేంద్రం వెంటనే కనీసం రూ.2 వేల కోట్లు అయినా విడుదల చేసేలా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం కూడా పెద్దన్న పాత్రలో సాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో నాలుగు నుంచి ఐదు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, 16 మంది ప్రాణాలు కోల్పోయారని సీఎం చెప్పారు.



## బెజవాడకు ఒకేసారి 'ముప్పేట' కష్టాలు

### కొండ చరియలు, కృష్ణా వరద, బుడమేరు ముంపు

- బుడమేరు వరదపై అంచనా, జాగ్రత్తలు శూన్యం
- విపత్తు ప్రణాళికను గాలికొదిలేసిన శాఖలు
- మునిసిపల్ కార్పొరేషన్, జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖల మధ్య సమన్వయ లోపం
- హెల్ప్‌లెస్‌గా మారిన జిల్లా కంట్రోల్ రూములు
- అవగాహన, స్పందన లేని జిల్లాస్థాయి అధికారిణి
- ముఖ్యమంత్రి రంగంలోకి దిగాకే సాయంలో వేగం

విజయవాడ: అప్పటికే పొంగి ప్రవహిస్తున్న కృష్ణా నది... దీనికి తోడు అతి భారీ వర్షాలు... అందులోనూ, బుడమేరు పరివాహక ప్రాంతంలో కుండపోత! ఇలాంటి పరిస్థితుల్లో 'రాబోయే ముప్పు'ను అంచనా వేయలేదు. కనీసం... వరద ముంచెత్తిన తర్వాతైనా వేగంగా స్పందించలేదు. వెరసి... ఈ విపత్తును ఎదుర్కోవడంలో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ఘోరంగా విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం మధ్యాహ్నం స్వయంగా రంగంలోకి దిగేదాకా వచ్చేదాకా జిల్లా అధికారుల్లో కదలిక లేకపోవడం అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

## ముమ్మాటికీ మానవ తప్పిదమే: వైఎస్ జగన్

- చంద్రబాబు తన ఇంటిని కాపాడుకోవడానికే విజయవాడను ముంచేశారు
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ధ్వజం
- గతంలో ఎన్నడూ చూడని విపత్తు.. బాధితులను వారి ఖర్మకు వదిలేశారు
- గత నెల 28నే కృష్ణా బేసిన్‌లో అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది
- కనీసం ప్రజలను అప్రమత్తం చేయకుండానే అర్ధరాత్రి వెలగలేరు 11 లాకులు ఎత్తివేశారు



అమరావతి: భారీ వరదలకు విజయవాడ మునిగిపోవడానికి మానవ తప్పిదాలే (మ్యాన్ మేడ్ ఫ్లడ్స్) కారణమని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తేల్చి చెప్పారు. సీఎం చంద్రబాబు సర్కారు ఘోర తప్పిదం వల్లే విజయవాడ నగరం విలవిల్లాడుతోందని..



## వరదపై సీఎం బురద రాజకీయం

- 9 సీట్లిచ్చిన ఖమ్మంలో 9 మందినైనా ప్రభుత్వం కాపాడలె
- ముగ్గురు మంత్రులున్నా ముంపు ప్రజలను పట్టించుకోలేదు
- రేవంత్ మాటలను ప్రజలు అసహ్యించుకుంటున్నారు
- మృతుల కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలి: హరీశ్
- వరద సాయం చేయకుండా బీఆర్ఎస్‌పై సీఎం బురద
- ఆయన చీప్ మినిస్టర్ అని మరోసారి నిరూపించుకున్నడు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపాటు

2లో

హైదరాబాద్, చేగుంట: వరద సాయం చేయాలని కోరితే సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్‌పై



2లో

## శ్రీరాంసాగర్ 41 గేట్లు ఎత్తివేత

- పోటెత్తిన ఎగువ గోదావరి
- కడెం, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లికి కొనసాగుతున్న వరద ఉధృతి
- ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం బరాజ్‌లకు నీటి విడుదల
- కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో వరద

హైదరాబాద్: పరీవాహక ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో కడెం వాగుతోపాటు ఎగువన గోదావరికి వరద పోటెత్తింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా, సోమవారం ఉదయం 10 గంటలకు 1,95,767 క్యూసెక్కుల వరద రాగా, నీటినిల్వ 71.85 టీఎంసీలకు చేరింది. ప్రాజెక్టు నిండుకుండలా



## బెజవాడకు ఒకేసారి 'ముప్పేట' కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

దీంతో సహాయ శిబిరాల ఏర్పాటులో, ముంపు బాధితులకు ఆహార సరఫరా విషయంలోనూ ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వరద పరిస్థితిని ముందుగా అంచనా వేసి ఉంటే అవసరమైన బోట్లను అందుబాటులో ఉంచుకోవడం పెద్ద సమస్య అయ్యేది కాదు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉన్న మత్స్యకారుల నుంచి బోట్లను సమీకరించుకోవడం కష్టమేమీ కాదు. తగిన స్థాయిలో బోట్లు ఉంటే వరదలో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం సులభమయ్యేది. ఆఖరుకు మంచినీళ్ల ప్యాకెట్లు, ఆహారం వంటిని సమకూర్చుకోవడంపైనా దృష్టి సారించలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఆదివారం చంద్రబాబు వచ్చిన తర్వాతే దృష్టి పెట్టారు. 24 గంటలు వర్షం పడితే బుడమేరు విషయంలో అప్రమత్తంగా ఉండాలి. పైగా... శుక్రవారం ఉదయం నుంచి శనివారం సాయంత్రం దాకా రికార్డు స్థాయిలో కురిసింది. ఇలాంటప్పుడు నగర యంత్రాంగం, జిల్లా యంత్రాంగాలు అప్రమత్తమై ప్రజలను అప్రమత్తం చేయాలి. రెండు రోజుల పాటు ఏకధాటిగా వర్షాలు కురిసినా ఆ పని చేయలేదు. క్షేత్రస్థాయిలో మొక్కుబడిగా పర్యటించారే తప్ప రాబోతున్న ఉపద్రవాన్ని అంచనా వేయటంలో విఫలమయ్యారు. బుడమేరు ఉగ్రరూపం దాల్చిన తర్వాత కూడా యంత్రాంగాలు కార్యచరణలోకి దిగలేదు. దీంతో ప్రజలు ఎక్కడికక్కడ వరద లో చిక్కుకుని డాబాలు, మిద్దెలపై ఎక్కారు. ఆ తర్వాత కంట్రోల్ రూమ్‌లకు, జిల్లా అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫోన్లు చేసి వేడుకున్నా బాధితులను బయటకు తీసుకురాలేని పరిస్థితి ఏర్పడింది. గత యాభై ఏళ్ల చరిత్ర చూస్తే వర్షాకాలంలో విజయవాడలో మూడు రకాల విపత్తులు వస్తుంటాయి. కృష్ణా వరదలు, బుడమేరు వరదలు, కొండచరియలు విరిగిపడటం! ఇప్పుడు ఇవన్నీ ఒకేసారి విరుచుకుపడ్డాయి. ఇలాంటపుడు జిల్లా, నగర యంత్రాంగాలు గరిష్ఠ స్థాయిలో అప్రమత్తం కావాలి. క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన ఉంటేనే వీటిని ఎదుర్కోవటం సాధ్యమవుతుంది.

నగరంలో వచ్చే విపత్తులకు సంబంధించి 2011లో కార్పొరేషన్ విపత్తు ప్రణాళికను రచించింది. విపత్తుల సమయంలో అమలు చేయాల్సిన యాక్షన్ ప్లాన్ ఇది! ఇందులో నగర యంత్రాంగం, జిల్లా యంత్రాంగం - దాని పరిధిలోని శాఖలు అప్పటి పట్టణాభివృద్ధి సంస్థ వీజీటీఎం - ఉడా, పోలీసు వ్యవస్థలన్నీ సంఘటితంగా ఈ ప్రణాళికను అమలు చేయాలి. ఇప్పుడు ఈ ప్రణాళిక ఏమైందో కూడా తెలియని పరిస్థితి. విజయవాడ పోలీసు యంత్రాంగం తీరు మరింత విస్తుగొలిపేలా ఉంది. వరద మొదలుకాగానే జనం సురక్షిత ప్రాంతాలకు బయలుదేరగా... 'మీరు బయటికి రావొద్దు. ఇళ్లలోనే ఉండండి' అని బారికేడ్లు పెట్టి మరీ అడ్డుకున్నారు. సింగ్ నగర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్‌ను, జనాన్ని కూడా నియంత్రించలేకపోయారు.

## భారత్‌కు 'పారా' హుషారు

(మొదటి పేజీ తరువాయి)

సాగుతున్నారు. సోమవారం బ్యాడ్మింటన్‌లో 4, అథ్లెటిక్స్‌లో 3, ఆర్చరీలో ఒక పతకంతో ఒక్కరోజే 8 మెడల్స్‌తో రెండంకెల మార్కును దాటిన భారత్.. పతకాల పట్టికలో ఏకంగా 14 స్థానాలు ఎగబాకి 15వ స్థానంలో నిలిచింది. బ్యాడ్మింటన్‌లో నితేశ్ కుమార్ (ఎస్ఎల్3) స్వర్ణంతో మెరవగా సుహాస్ యతిరాజ్ (ఎస్ఎల్4), తులసిమథి మురుగేశన్ (ఎస్‌యూ5) రజతాలు పట్టుకొచ్చారు. మనీష రామదాస్ (ఎస్‌యూ5) కాంస్యం గెలిచింది. అథ్లెటిక్స్ విషయానికొస్తే డిఫెండింగ్ చాంపియన్ అయిన జావెలిన్ త్రోయర్ సుమిత్ అంటిల్ (ఎఫ్64) మరోసారి ఈటను ప్రత్యర్థులకు అందనంత దూరం విసిరి పసిడిని నిలబెట్టుకోగా డిస్కస్ త్రోలో కతునియా యోగేశ్ (ఎఫ్56), హైజంప్‌లో నిషాద్ కుమార్ (టీ47) సిల్వర్ మెడల్స్ దక్కించుకున్నారు. ఆర్చరీలో యువ సంచలనం శీతల్ దేవి, వరల్డ్ నంబర్‌వన్ ఆర్చర్ రాకేశ్ కుమార్ ద్వయం కాంస్యం నెగ్గింది. బ్యాడ్మింటన్‌లో అబ్బాయిలతో పాటు అమ్మాయిలూ సత్తా చాటారు. మహిళల సింగిల్స్ ఎస్‌యూ5 ఫైనల్‌లో తులసిమథి 17-21, 10-21తో యాంగ్ క్విక్సియా (చైనా) చేతిలో ఓడి రజతంతో సరిపెట్టుకుంది. మొదటి గేమ్‌లో కాస్త ప్రతిఘటించినా చైనా ప్రత్యర్థి దూకుడుగా ఆడటంతో తులసి వెనుకబడిపోయింది. ఇదే ఈవెంట్ కాంస్య పోరులో మనీష రామదాస్ 21-12, 21-8తో క్యాథరీన్ (డెన్మార్క్)ను చిత్తు చేసి కంచు మోత మోగించింది. సెమీస్‌లో తులసిమథి చేతిలో ఓడిన మనీష.. కీలక పోరులో మాత్రం దూకుడుగా ఆడి పతకాన్ని దక్కించుకుంది. వరుసగా రెండో స్వర్ణంపై కన్నేసిన పారా అథ్లెట్ సుమిత్ అంటిల్ ఆ అంచనాలకు మించి రాణించాడు. తొలి త్రో నుంచే ఈటను ప్రత్యర్థులకు అందనంత దూరం విసిరిన అతడు.. 70.59 మీటర్ల రికార్డు త్రో తో మరోసారి పసిడి ప్రదర్శన చేశాడు. పారాలింపిక్స్ చరిత్ర (ఎఫ్54)లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన. తొలి త్రో నే 69.11 మీటర్ల దూరం విసిరిన అతడు రెండో త్రో తో 70 మీటర్ల మార్కును దాటాడు. ఫైనల్ బరిలో నిలిచిన మిగిలిన 9 మందిలో ఒక్కరు కూడా 68 మీటర్ల మార్కును దాటలేకపోయారు. 67.03 మీటర్లు విసిరిన శ్రీలంక అథ్లెట్ దులన్ కొడిథువక్కు (ఎఫ్44) రజతం సాధించాడు. బురియన్ ముచల్ (64.89 మీటర్లు, ఆస్ట్రేలియా) కాంస్యం గెలుచుకోగా భారత్‌కే చెందిన సందీప్ నాలుగో స్థానంలో నిలిచాడు. పురుషుల హైజంప్ టీ47 ఈవెంట్‌లో నిషాద్ కుమార్ రజతం సాధించాడు. ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్‌లో నిషాద్.. 2.04 మీటర్ల ఎత్తు దూకి రెండో స్థానంలో నిలవడంతో వెండి అతడి సొంతమైంది. రోడ్రిక్ (అమెరికా.. 2.12 మీటర్లు)కు స్వర్ణం దక్కగా 2 మీటర్ల ఎత్తుకు ఎగిరిన జియార్గికి కాంస్యం నెగ్గాడు.

# శ్రీరాంసాగర్ 41 గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

మారడం, ఎగువ నుంచి ఉధృతంగా వరద వస్తుండడంతో ఉదయం 10:30 గంటలకు 8 గేట్లు ఎత్తి 25వేల క్యూసెక్కుల నీటిని దిగువన గోదావరిలోకి విడుదల చేశారు. ఎగువ నుంచి వరద పెరుగుతున్న కొద్దీ క్రమంగా మరిన్ని గేట్లు ఎత్తుతూ వెళ్లారు. రాత్రి పదిగంటలకు 3 లక్షల క్యూసెక్కులకు పైగా వరద వస్తుండగా, ప్రాజెక్టులో 72.9 టీఎంసీలను నిల్వ చేస్తూ మొత్తం 41 గేట్లు ఎత్తి 2.65లక్షల కూసెక్కుల నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. కడెం ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 7.6 టీఎంసీలు కాగా, 49,763 క్యూసెక్కుల వరద వస్తుండడంతో 5.41 టీఎంసీల నిల్వలు కొనసాగిస్తూ 18 గేట్లు ఎత్తి కిందికి విడుదల చేస్తున్నారు. ? శ్రీరాంసాగర్ నుంచి విడుదలవుతున్న వరదకు కడెం జలాలు తోడుకావడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద ఉధృతి 2,92,815 క్యూసెక్కులు పెరిగింది. ప్రాజెక్టు గరిష్ట నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, 15.02 టీఎంసీల నిల్వలను కొనసాగిస్తూ 2,64,787 క్యూసెక్కు ల నీటిని గేట్ల ద్వారా కిందికి విడుదల చేస్తున్నారు. దీంతో దిగువన ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు బరాజ్‌లకు వరద ఉధృతి భారీగా పెరిగింది. సుందిళ్ల బరాజ్‌కు 3.68లక్షలు, అన్నారం బరాజ్‌కు 6.61లక్షలు, మేడిగడ్డ బరాజ్‌కు 6.79లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, వచ్చింది వచ్చినట్టు విడుదల చేస్తున్నారు. దిగువన ఉన్న సమ్మక్కసాగర్‌కు 4.45 లక్షలు, సీతమ్మసాగర్‌కు 3.13లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, వచ్చింది వచ్చినట్టు విడుదల చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి వరద మొదటి ప్రమాద హెచ్చరిక చేరువకు వెళు తోంది. సోమవారం రాత్రి 12. గంటల సమాయానికి 12.010 మీటర్లకు చేరింది. తెల్లవారే సరికి మరింత వరద పెరగనుంది. కాగా, మొదటి ప్రమాద హెచ్చరిక 12.210 మీటర్లు, డేంజర్ లెవల్ 13.460 మీటర్లు వరకు నమోదు అయితే లోతట్టు గ్రామాలు జలమయమవుతాయి. 1986లో కాళేశ్వరం వద్ద 15.75 మీటర్ల ఎత్తు, 2022 జూలై 14న 16.72మీటర్ల ఎత్తులో నీటిమట్టం నమోదైంది.

**సింగూరు, నిజాంసాగర్‌కు జలకళ**

గోదావరి ఉపనది మంజీరలోనూ వరద ఉధృతి మరింతగా పెరగడంతో సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టులు నిండుకుండలా మారుతున్నాయి. సింగూరు ప్రాజెక్టు గరిష్ట నీటినిల్వ సామర్థ్యం 29.917 టీఎంలు కాగా, ప్రస్తుతం 23,942 క్యూసెక్కుల వరద వస్తుండగా, నిల్వలు19.22 టీఎంసీలకు చేరాయి. ? నిజాంసాగర్ నిల్వ సామర్థ్యం 17.8 టీఎంసీలు కాగా 48,800 క్యూసెక్కుల వరద వస్తుండడంతో నిల్వలు 9.16 టీఎంసీలకు చేరాయి. వరద ఇలానే కొనసాగితే మరో ఐదు రోజుల్లో ఈ రెండు ప్రాజెక్టులు పూర్తిగా నిండే అవకాశముంది. మిడ్‌మానేరుకు గ్రావిటీ ద్వారా ఎస్సారెస్పీ జలాలు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండడంతో ఎల్లంపల్లి జలాశయం నుంచి నీటిని మిడ్‌మానేరులోకి నంది, గాయత్రి పంప్‌హౌస్‌ల ద్వారా ఎత్తి పోయాల్సిన అవసరం లేకుండా పోయింది. రెండు పంప్‌హౌస్‌లలో పంపింగ్ బంద్ చేసి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా 7000 క్యూసెక్కుల నీటిని గ్రావిటీతో మిడ్‌మానేరు జలాశయా నికి తరలిస్తున్నారు. అక్కడి నుంచి అనంతగిరి జలాశయానికి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లకు నీళ్లను ఐదు దశల్లో పంపింగ్ చేస్తున్నారు.

## రూ.5,438 కోట్ల నష్టం

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ సమీపంలో వరద తాకిడితో గండిపడిన ఎన్నెస్పీ కాల్వను సోమవారం ఆయన పరిశీలించారు. ఆ తర్వాత పాలేరు రిజర్వాయర్ అలుగు, దెబ్బతిన్న ఖమ్మం%-%సూర్యాపేట జాతీయ రహదారి, అక్కడే పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ గృహకల్ప వద్ద ముంపునకు గురైన బాధితుల ఇళ్లను సందర్శించి వారిని పరామర్శించారు. ఆపై ఖమ్మంలోని మున్నేటి సమీపాన ఉన్న బొక్కలగడ్డ, మంచికంటినగర్‌ల్లో వరద ఉధృతిని పరిశీలించి బాధితులతో మాట్లాడారు. నంతరం కలెక్టరేట్‌లో వరద పరిస్థితిపై సమీక్షించారు. అంతకుముందు సూర్యాపేట జిల్లా మోతె మండలం నామవరం వద్ద మంత్రులు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగంతో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెసుకున్నారు. సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల వాటిల్లిన నష్టంపైనా ఆరా తీశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. 'ఖమ్మం జిల్లాలో మున్నేరు, పాలేరు, ఆకేరు పోటెత్తడంతో పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాలకు ఊహించని ఉపద్రవం జరిగింది. రెండు రోజుల నుంచి కంటిమీద కునుకు లేకుండా మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు, పోలీసు అధికారులు పని చేస్తున్నారు. తక్షణం స్పందించడం ద్వారా నష్టాన్ని తగ్గించాం. ప్రజలు ఆవేదనతో ఉన్నప్పుడే ప్రభుత్వం వెళ్లి వారి బాధలు వినాలనే ఉద్దేశంతో జిల్లాలకు వచ్చాం. ప్రభుత్వం అండగా ఉంటుందనే విశ్వాసాన్ని ప్రజలకు కల్పిస్తున్నాం. 80 ఏళ్లలో మున్నేరుకు ఇంత పెద్ద వరద ఎప్పుడూ రాలేదని స్థానిక ప్రజలు చెప్పారు. సూర్యాపేట జిల్లాలో 21 చెరువులు తెగిపోయాయి. 15 గ్రామాల నుంచి 420 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 20 వేల ఎకరాల్లో పంట నీట మునిగింది. 7 పశువులు చనిపోగా, 7 పక్కా ఇళ్లు, 33 కచ్చా ఇళుల్ కూలిపోయాలి. వరదల్లో చిక్కుకుని ఇద్దరు చనిపోయారు. వరద బాధితులకు అండగా ఉండి ఆదుకుంటాం. ఆందోళన చెందవద్దు. భేషజాలకు పోకుండా కేంద్ర ప్రభుత్వంతో కూడా మాట్లాడి సాయం కోరాం. తక్షణమే దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కూడా అడిగాం. మేం కూడా రాష్ట్రంలోని యంత్రాంగాన్ని పూర్తిగా అప్రమత్తం చేశాం. వరద సహాయక చర్యల్లో పాల్గొనాలని



నగర్‌లో

కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చాం..' అని సీఎం రేవంత్ తెలిపారు. 'ఎక్కడో ఉన్న ఎన్డీఆర్ఎఫ్ బృందాల కోసం ఎదురుచూస్తూ సమయం వృధా కాకుండా ఉండేందుకు తెలంగాణ డీఆర్ఎఫ్ ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో 8 చోట్ల 100 మంది చొప్పున యూనిట్లను పెట్టనున్నాం. వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఇంటికీ తక్షణ సాయంగా రూ.10 వేలు ఇస్తున్నాం. ఖమ్మం జిల్లాలో ఇళ్లల్లో నీరు చేరి నిత్యావసర వస్తువులు పాడైన ప్రతి ఇంటికి రూ.10 వేలు ఇస్తున్నాం..' అని ముఖ్యమంత్రి తెలిపారు. 'రాబోయే ఐదారు రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలి. వరదల కారణంగా వ్యాధులు ప్రబలే ప్రమాదమున్నందున వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. పోలీసులు కూడా వరద సహాయక చర్యల్లో పాల్గొనాలి. వరదల దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సిబ్బంది సెలవులు రద్దు చేస్తున్నాం. ఎవరైనా విధులకు హాజరు కాకపోతే వారి వివరాలను నమోదు చేయాలి. తక్షణ సహాయం కోసం అధికారులు నివేదికలను నేరుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపాలి. ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కూడా బాధితులను ఆదుకోవాలి. విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ ప్రజలకు అండగా నిలబడాలి.

## వరదపై సీఎం బురద రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

బురద జల్లుతున్నాడని, ముఖ్యమంత్రి హోదాను దిగజార్చి విపత్తును కూడా రాజకీయం చేయడం దురదృష్టకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. 'దుఃఖంలో ఉన్న ప్రజలకు భరోసా కల్పించాల్సింది పోయి సీఎం ప్రతిపక్షాల మీదపడి ఏడుస్తున్నడు. రేవంత్‌రెడ్డి మాటలను ప్రజలు అసహ్యించుకుంటున్నరు. ఆయన చీఫ్ మినిస్టర్ కాదు.. చీప్ మినిస్టర్ అని మరోసారి నిరూపించుకున్నడు' అంటూ ధ్వజమెత్తారు. ప్రతిపక్షాలపై నిందలు వేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను సీఎం ఒప్పుకొన్నాడని దుయ్యబట్టారు. వర్షాలను లెక్కచేయకుండా ఏపీలో 74 ఏండ్ల సీఎం బయట తురుగుతుంటే, మన సీఎం ఇంట్లో ఫిడేల్ వాయించాడని ఎద్దేవాచేశారు. రాజకీయాలు పకనబెట్టి ప్రజలకు భరోసా ఇచ్చేలా మాట్లాడాలని సూచించారు. మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని ఐబీ గెస్ట్‌హౌస్‌లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో కలిసి హరీశ్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వర్షాలు, వరదలతో 16మంది చనిపోయినట్టు ప్రభుత్వ లెక్కలు చెప్తున్నా మొత్తం 31 మంది చనిపోయినట్టు తమకు సమాచారం ఉన్నదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే ఇన్ని మరణాలు సంభవించాయని విమర్శించారు. వాతావరణ శాఖ ముందే హెచ్చరించినా ప్రభుత్వం మొద్దునిద్ర పోయిందని, ముందస్తు చర్యల్లో విఫలమైందని మండిపడ్డారు. మ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు విఫలమయ్యారని, అక్కడ కాంగ్రెస్‌కు తొమ్మిది సీట్లిస్తే తొమ్మిది మందిని కూడా కాపాడలేక పోయారని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వరదల్లో చనిపోయిన వారికి రూ.25 లక్షలు ఇవ్వాలన్న రేవంత్‌రెడ్డి, ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఖమ్మంలో సాయమడిగిన వరద బాధితులపై పోలీసులు లాఠీచార్జీ చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులమంతా కలిసి వరద బాధితులకు విరాళాలు అందిస్తామని చెప్పారు. ప్రజలు ఆపదలో ఉంటే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాజకీయాలు మాట్లాడటం శోచనీయమని ఎక్స్‌వేదికగా హరీశ్ విమర్శించారు.' మీలాగ మేం విమర్శలు చేయలేక కాదు, ఇలాంటి కష్టకాలంలో ప్రజలను ఆదుకోవడం ముఖ్యం, ప్రజలు మీమీద మండిపడుతున్నరు.. ముందు సహాయక చర్యలపై దృష్టి పెట్టండి' అని హితవుపలికారు. మాజీ ఎమ్మెల్సీ, రాజకీయ విశ్లేషకుడు, ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై కొందరు బీజేపీ నాయకులు చేస్తున్న అనుచిత దాడి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హరీశ్ పేర్కొన్నారు. రాజకీయ విమర్శలను రాజకీయ విమర్శలతోనే ఎదురోవాలని, అందుకు భిన్నంగా భౌతిక దాడులు చేస్తామని, బయట తిరగనివ్వబోమని బెదిరిస్తూ తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా దుర్భాషలాడటం గర్హనీయమన్నారు.

## 'బుల్డోజర్ న్యాయం'పై సుప్రీం ఫైర్

ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. 'కేవలం నిందితుడు అయినంత మాత్రాన ఇల్లు ఎలా కుల్చేస్తారు? దోషిగా తేలినప్పటికీ కూల్చేయడం కుదరదు' అని జస్టిస్ బీఆర్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ అక్రమ కట్టడమే అయినప్పటికీ చట్ట ప్రకారం నిర్దిష్ట ప్రక్రియను పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలను కోర్టు రక్షించబోదని, ఇందుకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. 'ఓ తండ్రికి మాట వినని కొడుకు ఉండవచ్చు. ఈ కారణంతో ఇల్లు కూల్చేయడం సరైన పద్ధతి కాదు' అని జస్టిస్ విశ్వనాథన్ వ్యాఖ్యానించారు. విషయానికి సంబంధించి కొన్ని మార్గదర్శకాలు రూపొందించాల్సిన అవసరం ఉందని, ఇవి అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని సుప్రీంకోర్టు పేర్కొన్నది. సరైన మార్గదర్శకాలు రూపొందించేందుకు గానూ సీనియర్ న్యాయవాది నచికేత జోషికి ప్రతిపాదనలు అందజేయాలని న్యాయవాదులకు సూచించింది. న్యాయవాదులతో సమన్వయం చేసుకొని ప్రతిపాదనలు కోర్టుకు సమర్పించాలని నచికేత జోషిని కోరింది. 'ఈ సమస్యను దేశవ్యాప్తంగా పరిష్కరించేందుకు ప్రయత్నిద్దాం' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. కేవలం క్రిమినల్ కేసులో నిందితుడిగా ఉన్నాడనే కారణంతో ఇల్లు కూల్చడం లేదని తెలిపారు.

## ముమ్మాటికీ మానవ తప్పిదమే: వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఎన్నడూ ఇంత విపత్తు చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కనీసం మంచినీరు కూడా సరఫరా చేయడం లేదని.. పునరావాస శిబిరాలను ఏర్పాటు చేయలేదని.. ఎలాంటి సహాయక చర్యలూ చేపట్టడం లేదని మండిపడ్డారు. రెండు రోజులుగా వరద బాధితులకు కనీసం ఆహారం కూడా అందడం లేదని.. వారిని తరలించేందుకు తగిన సంఖ్యలో బోట్లు కూడా సమకూర్చలేదని పేర్కొన్నారు. నిజంగా ఇంత దారుణ పరిస్థితులు గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. ఇంతకుముందు ఇప్పటికన్నా ఎక్కువ వర్షాలు కురిశాయని.. కానీ ఏరోజూ ప్రజలు ఈ స్థాయిలో బాధ పడలేదని గుర్తు చేశారు. ఇకనైనా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి పరిపాలనపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబుకు హితవు పలికారు. వరద బాధితులకు తక్షణమే క్షమాపణలు చెప్పి సహాయ చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబును డిమాండ్ చేశారు. సోమవారం విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో వైఎస్ జగన్ పర్యటించారు.




# భరోసా సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

## ఆపదలో ఉన్న బాలికలు, మహిళలకు భరోసా బాసట

## సమస్యల పరిష్కారానికి చర్యలు

## సేవలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు

## పోక్సో, హత్యా ప్రయత్నం కేసుల లో నిందితులకు శిక్ష పడేలా కృషి ..

## భరోసా సిబ్బందికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రివార్డ్ లు



**సంగారెడ్డి డైలీ రిపోర్ట్, సెప్టెంబర్ 2:** పోక్సో, హత్యా ప్రయత్నం మరియు దారి దోపిడి కేసులల్లో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులకు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్. రివార్డ్ లు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన పోక్సో, హత్యా ప్రయత్నం మరియు దారి దోపిడి వంటి వివిధ కేసులల్లో సాక్ష్యులను, బాధితులను గైడ్ చేస్తూ, సరైన రీతిలో కోర్ట్ కు హాజరు పరచడం, సరైన పద్దతిలో ట్రయల్ జరిగే విధంగా చూసి అసలు నిందితులు తప్పించుకోకుండా న్యాయ స్థానం ముందు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులు కోర్టు లైజనింగ్ అధికారి, కోర్టు డ్యూటి అధికారులకు, పోక్సో కేసులలో బాధిత మహిళలకు మెడికల్, లీగల్ సేవలు, నష్ట పరిహారం అందించేలా కృషి చేసిన భరోసా సిబ్బందిని అభినందించి రివార్డ్ లు అందించడం జరిగింది.

BHAROSA Support Center for Women and Children

### రివార్డ్ లు అందుకున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి

- కే సత్యనారాయణ, కోర్టు లైజనింగ్ అధికారి,
- కోర్టు డ్యూటి అధికారులు వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్,
- విఠల్ హెడ్ కానిస్టేబుల్,
- చందూరి రాజశేఖర్ హెడ్ కానిస్టేబుల్,
- కృష్ణ కానిస్టేబుల్ మహేందర్,
- కానిస్టేబుల్, కిషన్ సింగ్ కానిస్టేబుల్,
- యాదుల్ కానిస్టేబుల్



### భరోసా లీగల్ సపోర్ట్ పర్సన్ ,(అడ్వకేట్ ) సౌజన్య

ఆపదలో ఉన్న చిన్నారులకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా ,లైంగిక వేంధింపులు, గృహహింస, ఈవ్ టీజింగ్ వంటి ఇబ్బందులు ఎదురైనవారికి భరోసా కేంద్రం బాసటగా నిలుస్తుంది. అవసరమైన వైద్య, న్యాయ సౌకర్యాలు, కౌన్సెలింగ్ తోపాటు, తాత్కాలిక రక్షణ కూడా కల్పిస్తుంది.మహిళల విషయంలో అన్యాయం జరుగుతుందని తెలిస్తే 100 నెంబర్ కు ఫోన్ చేసి “భరోసా” రక్షణ కేంద్రం ద్వారా రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు . చిన్నారుల సంబంధించిన సమస్యల కోసం 1098 కు ఫోన్ చేయవచ్చున్నారు.



### భరోసా సిబ్బంది

కో ఆర్డినేటర్ , దేవలక్ష్మి,
లీగల్ ఆఫీసర్,సౌజన్య,
సపోర్ట్ పర్సన్ ,మహేశ్వరి,
ఏఎన్ఎం ,శాలిని,
రిసెప్షనిస్ట్,ఉషారాణి లు ఉన్నారు.







## భామన్ చెరువు కబ్జాలు పరిశీలించిన ఇరిగేషన్ ఈ ఇ భీమ్

**సంగారెడ్డి : సెప్టెంబర్ 02 (డైలీ రిపోర్ట్):** జిన్నారం మండలం మాదారం గ్రామంలోని భామన్ చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ల పరిధిలో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసారంటూ వెల్లువెత్తిన ఫిర్యాదుల మేరకు ఇరిగేషన్ ఈ ఇ భీమ్ , డి ఇ రామస్వామి, ఏ ఇ దిలీప్ లతో కలిసి భామన్ చెరువును పరిశీలించారు అనంతరం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కాంపౌండ్ వాల్ ను కూల్చేయమని ఆదేశాలు జారీ చేశారు, జిన్నారం తహశీల్దారుతో ఫోన్లో మాట్లాడి భామన్ చెరువు ఆక్రమణలను ఇరిగేషన్ అధికారుల సహకారంతో తొలగించమని తెలిపారు.

## పటాన్చెరులో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్

### రాబోయే 48 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు





**పటాన్ చెరువు సెప్టెంబర్ 02(డైలీ రిపోర్ట్):** పటాన్ చెరు లో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం తరఫున అత్యవసర సహాయక చర్యలు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలతో పాటు, సాకి చెరువు, చిన్న వాగు, పాటి గ్రామ చౌరస్తాలోని సబ్ స్టేషన్ తదితర ప్రాంతాలను జిహెచ్ఎంసి విశాఖ అధికారులతో కలిసి పర్యటించారు. డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టడంతో పాటు నీరు చేరే అవకాశం ఉన్న ఇళ్లలోని ప్రజలను తరలించాలని ఆదేశించారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఇప్పటికే అత్యవసర రక్షణ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసులను లేదా జిహెచ్ఎంసి అధికారులను సంప్రదించాలని కోరారు. అనంతరం రామచంద్రపురం లో పర్యటించి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకైతే ఇటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు. హాజరైన బల్దియా డిసి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నగర్ శివాలయంలో వెయ్యి ఒక్క బిల్వర్చన చేసిన కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్

శంకర్‌పల్లి: సెప్టెంబర్ 02: (డైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి రెండవ వార్డు గణేష్ నగర్ కాలనీలో గల శివాలయంలో శివలింగానికి వెయ్యి ఒక్క బిల్వార్చన కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ దంపతులు చేశారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించారు. శివుడి పేరున ఉన్న సహస్ర నామాలను జపిస్తూ వెయ్యి ఒక్క బిల్వార్చన కొనసాగింది. మారెడు ఆకుల(త్రిదళ పత్రాల)ను సేకరించి శివుడి పేరున అర్పించారు. వార్డు ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు కౌన్సిలర్ తెలిపారు.



## శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మేరు సంఘం అధ్యక్షుడు శీలంకోటి రవికుమార్





**శంకర్‌పల్లి: సెప్టెంబర్ 02: (డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి చిన్న శంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి సోమవారం మండల మేరు సంఘం అధ్యక్షుడు శీలం కోటి రవికుమార్, అరుణ దంపతులు స్వామివారికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆంజనేయ స్వామి అభిషేకం, నవగ్రహాల పూజ, శివలింగానికి రుద్రభిషేకం, అమ్మవారికి ఒడి బియ్యం, కులమేరు దైవము శ్రీ శంకర దాసమయ్య అభిషేకం, భజన మండలి చే భజన కార్యక్రమాలు జరిగాయి. ఆలయ పురోహితులు నాగరాజు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి. అనంతరం భక్తులకు రవికుమార్ అన్నదానం ఏర్పాటు చేశారు. వివిధ పార్టీల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక వార్షికోత్సవం

శంకర్‌పల్లి: సెప్టెంబర్ 02: (డైలీ రిపోర్ట్): ఖైరతాబాద్ లోని విశ్వేశ్వరయ్య భవన్ లో సోమవారం జరిగిన శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక తొమ్మిదవ వార్షికోత్సవంలో శంకర్‌పల్లికి చెందిన శివశక్తి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివశక్తి అధ్యక్షుడు కరుణాకర్ సుక్కన చేతుల మీదుగా శంకర్‌పల్లి శివశక్తి అధ్యక్షుడు జమాల్పూర్ రాకేష్ జట్కా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ గౌడ్ పాల్గొన్నారు.





# రావులపల్లి రహదారి... నరకానికి దారి

## తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు...
## పట్టించుకోని నాయకులు అధికారులు........

**శంకర్ పల్లిబీ సెప్టెంబర్ 02:(డైలీ రిపోర్ట్):** ప్రభుత్వాలు మారుతున్న ప్రజల సమస్యలు మాత్రం తినడం లేదు. గత పది సంవత్సరాల నుండి శంకర్ పల్లి నుండి రావులపల్లి కి వెళ్లే రహదారి పూర్తిగా గుంతల మయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు రోజుల్లో కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ పూర్తిగా గుంతల మయంగా తయారయింది. గ్రామంలో ఉన్న నాయకులు మండల స్థాయి నాయకుల మధ్య ఉన్న భేదా అభిప్రాయాల వల్ల, చిన్న చిన్న గొడవలు మనస్పర్ధాల వల్ల వారి స్వలాభం కోసం గ్రామ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్నారు. శంకర్ పల్లి నుండి రావులపల్లి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఐదుగురు కిలోమీటర్ల మేర రోడ్డు గుంతల మయంతో అధ్వానంగా తయారైంది. గ్రామంలో ఉన్న ప్రజలు పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తారు. ఉదయం నాలుగు గంటలకే పండించిన కూరగాయలు నగరానికి మరియు శంకర్ పల్లి కి మార్కెట్ కు తరలిస్తారు. రోడ్డు గుంతల కావడంతో రైతులు ప్రయాణిస్తున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. విద్యార్థులు కాలేజీలు పాఠశాలలకు వెళ్లాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందోనని భయాందోళనకు గురవుతున్నారు. ఎన్నికల సమయంలో నాయకులు ఓట్ల కోసం గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఓట్లు వేయించుకున్న తర్వాత గ్రామ అభివృద్ధిని మడుగున పడేస్తున్నారు. నియోజకవర్గ నాయకులు కూడా ఎన్నికల సమయంలోనే గ్రామంలో పర్యటించి ప్రజలతో ఓట్లు వేయించుకొని తర్వాత గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు మండిపడుతున్నరు. గర్భిణీ స్త్రీలు పట్టణానికి ఆసుపత్రికి వెళ్లడానికి నరకయాతన అనుభవిస్తున్నారు. ఐదు కిలోమీటర్ల మేర మోకాళ్ళ వరకు గుంతలు కావడంతో యువకులు వృద్ధులు ద్విచక్ర వాహనాలపై ప్రమాదాలకు గురి కావడంతో ప్రాణాల చేతిలో పెట్టుకొని ప్రేమిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి నాయకులు నియోజకవర్గ నాయకులు రావులపల్లి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసి రోడ్డున వేయాలి రావులపల్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### శంకర్ పల్లి- రావులపల్లి రోడ్డును త్వరగా మరమ్మతులు చేపట్టండి.



రావులపల్లికి గ్రామానికి వెళ్లే రహదారి పూర్తి గుంతలు మాయం కావడంతో తరచు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎన్నికల సమయంలో నాయకులు హామీలు ఇచ్చి గెలిచాక ఎవరు పట్టించుకోవడంలేదు. రోడ్డు గుంతలుగా ఉండడంతో విద్యార్థులు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే చేవెళ్ల కాలే యాదయ్య చొరవ తీసుకుని నిధులు మంజూరు చేసి గ్రామానికి వెళ్లే రహదారి బాగు చేయించాలని విన్నపించుకుంటున్నాము..

**తెలుగు మల్లేష్ రావులపల్లి గ్రామం**

# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారుల చర్యలు చేపట్టాలి





ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.

మంజీరా బ్యారేజ్ ను సందర్శించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి సెప్టెంబర్ 2,(డైలీ రిపోర్ట్):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాణ ఆస్తి నష్టం కాకుండా అధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు,మాజీ ఎమ్మెల్యే పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లతో కలిసి సంగారెడ్డి మండలంలోని మంజీరా బ్యారేజ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వర్షాల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు . జిల్లాలోని ఆందోల్ , న్యాల్కల్ , బొల్లారం తదితర మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయినందున ఆయా ప్రాంతాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించినట్లు తెలిపారు.సంగారెడ్డి జిల్లాలోని మంజీరా బ్యారేజ్ పూర్తి నీటి సామర్థ్యం ఒకటిన్నర టీఎంసీలు కాగా బ్యారేజ్ పూర్తిగా నిండడంతో ఒక గేటు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నట్లు తెలిపారు .ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో 2300 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 3100 క్యూసెక్కులు నీటిని కిందికి వదులుతున్నట్లు మంత్రి తెలిపారు.దీంతో మంజీరా తీరా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. వర్షాలలో సహాయక చర్యలు చేపట్టడానికి జిల్లా స్థాయిలో సంగారెడ్డి కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నట్లు తెలిపారు.కంట్రోల్ రూమ్ కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి ప్రత్యేకంగా సంగారెడ్డిలోని ఎస్ఈ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెరువులు కుంటలు వాగులలో భారీగా వరద నీరు వస్తున్నడంతో నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తమై అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.చెరువులో వాగులు వంకల వైపు ప్రజల వెళ్లకుండా చూడాలని రెవెన్యూ పోలీస్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రోడ్లపై వాగులు ప్రవహిస్తున్న చోట్ల అవసరమైతే బారికేడ్ లు ఏర్పాటు చేసి ప్రజలు , వాహనాలు వెళ్లకుండా జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు తెలిపారు.48 గంటల్లో కూడా భారీ వర్షాలు జిల్లాలో పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని జిల్లాలో ప్రాణనష్టం జరగకుండా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.నీట మునిగిన పంట పొలాలకు, వర్షాల వల్ల కూలిన ఇండ్లకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు.





## వరద ప్రభావిత ప్రాంతాలను స్వయంగా పరిశీలన చేవెళ్ళ శాసన సభ్యులు: కాలే యాదయ్య

**శంకర్పల్లి సెప్టెంబర్ 2: (డైలీ రిపోర్ట్):** గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు శంకర్ పల్లి మండలం మొకిలా గ్రామం లా పొలమా విల్లాస్ లో వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం నాడు పర్యటించి, అక్కడ ఉన్న ప్రజలతో కలిసి మాట్లాడం జరిగింది.భారీ వర్షాల నేపథ్యంలో ఎవరూ కూడా బయటకు రావద్దనీ,వరద నీరు విపరీతంగా వస్తున్న నేపథ్యంలో గండ్లు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించి,ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని పర్యవేక్షించాలని తెలిపి నియెజకవర్గ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించి. ప్రజలు ధైర్యంగా ఉండాలని సూచించి అత్యవసర సమయాల్లో నన్ను గాని మా కార్యాలయ సిబ్బందిని సంప్రదించవచ్చని కోరడం జరిగింది.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కాలభైరవుడికి ప్రత్యేక పూజలు



**శంకర్పల్లి: సెప్టెంబర్ 02: (డైలీ రిపోర్ట్):** శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన చాళుక్య రాజులు వెయ్యేల క్రితం స్థాపించిన మహిమగల మరకత శివలింగ ఆలయంలో శ్రావణ అమావాస్య సోమవారం రాత్రి కాలభైరవుడికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రధాన పూజారి సాయి శివ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆలయ పూజారి సాయి శివ మాట్లాడుతూ క్షేత్ర పాలకుడు కాలభైరవుడు అని, ఆలయ ప్రాంగణంలో గల 'కాలభైరవుడు' ఈ లింగాన్ని 1000 సంవత్సరాలుగా భద్రంగా కాపాడుతున్నట్లు చెబుతారు. 'కాలభైరవ నమస్తుతే', 'కపిలేశ్వరా నమస్తుతే', 'కాశీ విశ్వేశ్వర నమస్తుతే' అనే పలుకులతో పూజలుచేస్తే దోషాలు పోయి శుభం కలుగుతుందని ఇక్కడి నివాసితులు పూజలు చేస్తారని తెలియజేశారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఏం చేశారు.. సీఎంను హెలికాప్టర్ అడగలేరా?: జగదీష్ రెడ్డి ఫైర్



హైదరాబాద్: తెలంగాణలో వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే అని మండిపడ్డారు. హెలికాప్టర్ కోసం ప్రయత్నం చేసినా రాలేదని ఓ మంత్రి చెప్పడం సిగ్గుచేటు అంటూ ఘాటు విమర్శలు చేశారు.కాగా, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో 20 జిల్లాల్లో వర్షం ప్రభావం ఉంది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రభుత్వం నిన్న మొత్తం మొద్దు నిద్ర పోయింది. గంటల తరబడి బాధితులు ప్రభుత్వం సహాయం కోసం చూశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే. సీఎం నిన్న ఉదయం నుండి సాయంత్రం వరకు ఏం చేశారు?. ప్రజలే రెస్క్యూ ఆపరేషన్ చేసుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. హెలికాప్టర్ కోసం ప్రయత్నం చేసినా రాలేదని ఓ మంత్రి చెప్తున్నారు. మంత్రిగా మీరు ఫెయిల్యూర్ అయ్యారు.. రాజీనామా చేయండి.హెలికాప్టర్ మాట్లాడకుండా నిన్న ముఖ్యమంత్రి ఏం చేశారు. ఖమ్మంలో సహాయం కోసం ప్రజలు 9 గంటలు వేచి చూసినా సహాయం అందలేదు. ఒక మంత్రి హెలికాప్టర్ కోసం ఏపీ సీఎంతో మాట్లాడాను అని అంటున్నారు. తెలంగాణ సీఎంతో ఎందుకు మాట్లాడలేదు. వర్షాలపై సీఎస్ హెచ్చరికను ఫాలో అయ్యి సీఎం, మంత్రులు బయటకు రాకుండా ఉన్నారా?. పరిపాలన మాకు చేతకావడం లేదని మంత్రులు అంటున్నారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707